చిన్న బతుకమ్మతో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, అపర్ణ దంపతులు

హుజూరాబాద్ టౌన్: శివాలయం ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక

అలుగునూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ప్రకాశం గంజిలో..

గోకుల్‌నగర్‌లో..

రామ రామ రామ ఉయ్యాలో..

ఊరూరా చిన్న బతుకమ్మ సంబురాలు • ఉత్సాహంగా ఆడిపాడిన ఆడబిడ్డలు

కమాన్‌చౌరస్తా/ హుజూరాబాద్ టౌన్/ రూరల్/ జమ్మికుంట/ మానకొండూర్/ రూరల్/ తిమ్మాపూర్ రూరల్/ కరీంనగర్ రూరల్/ గన్నేరువరం/ సైదాపూర్/ చిగురుమామిడి/ శంకరపట్నం/ గంగాధర/ రామడుగు, అక్టోబర్ 2: రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ.. రెండు జాములాయె చందమామ.. అని పాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మతో తొలి రోజు సంబురాలు అట్టహాసంగా జరుపుకొన్నారు. రంగు రంగు పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చిన ఆడబిడ్డలు, ఇళ్ల వాకిళ్లలో, ప్రధాన కూడళ్లలో తీర్చిదిద్దిన ముగ్గుల మధ్య వాటిని పెట్టి ఆడిపాడారు. నగరంలో గల చైతన్యపురిలోని శ్రీ మహాశక్తి ఆలయంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, అపర్ణ దంపతులు బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. రాంనగర్ శ్రీరామసహిత సత్యనారాయణ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణీ హరిశంకర్, కాలనీ వాసులు బతుకమ్మ ఆడారు. జ్యోతినగర్, మంకమ్మతోట, రాంచంద్రపూర్, అశోక్ నగర్, సప్తగిరికాలనీ నగరంలోని వివిధ కాలనీల్లో మహిళలు బతుకమ్మలతో వచ్చి ఆడి పాడారు. అలాగే జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్, ట్రినిటీ, ఎస్ఆర్ కళాశాల ప్రాంగణాల్లో బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా సాగాయి. ట్రినిటీ కళాశాలలో నిర్వహించిన వేడుకలో కళాశాల ఫౌండర్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పూలను పూజించే పండుగకు గుర్తింపు తెచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్రం సాధించిన బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. ప్రతి ఆడబిడ్డ బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎస్ఆర్ కళాశాల డైరెక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. జమ్మికుంట పట్టణమంతా ఎంగిపూల బతుకమ్మ సందర్భంగా సందడిగా మారింది. తొలి రోజు కార్యక్రమాలను మున్సిపల్ పరిధిలో చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమిషనర్ ఎండీ అయాజ్, గ్రామాల్లో కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, తదితరులు పర్యవేక్షించారు. హుజూరాబాద్, తిమ్మాపూర్, కరీంనగర్ రూరల్, గన్నేరువరం, సైదాపూర్, చిగురుమామిడి, శంకరపట్నం, గంగాధర, రామడుగు, మానకొండూర్ మండలాల్లోని అన్నిగ్రామాల్లో బతుకమ్మ సంబురాలు ఉత్సాహంగా జరుపుకొన్నారు. గంగాధర మండలం బూరుగుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి దీవెన మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. రామడుగు మండలం రుద్రారం గీతాంజలి మోడల్‌స్కూల్‌లో మాజీ ఎంపీటీసీ గుర్రం దేవిక బతుకమ్మ సంబురాల్లో పాల్గొని చిన్నారులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను వాగులు, చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు.



మహాశక్తి ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చైతన్యపురిలోని ట్రినిటీ కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ నరేందర్‌రెడ్డి దంపతులు

గంగాధర: బూరుగుపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీమణి దీవెన

వావిలాలపల్లిలోని ఎస్సార్ కళాశాలలో..

చైతన్యపురిలోని ట్రినిటీ కళాశాలలో

రామడుగు: రుద్రారం గీతాంజలి మోడల్‌స్కూల్‌లో ..

ఉత్సాహంగా 2కే రన్

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 2: పట్టణంలో నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా బుధవారం సాహితీ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ ఉత్సాహంగా సాగింది. మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, పట్టణ సీఐ తిరుమల్ జెండా ఊపి పరుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ తిరుమల్ మాట్లాడుతూ.. యువతను మంచి మార్గంలో నడపడం కోసం సాహితీ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక మాట్లాడుతూ.. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సాహితీ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొలిపాక రమేశ్, కో ఆర్డినేటర్లు మహిపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సంతోష్, మహ్మద్ అంకూస్, కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి, మహేశ్, ప్రశాంత్, కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాభవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 2: నగునూర్ గ్రామంలోని పరివార సమేత శ్రీదుర్గాభవానీ ఆలయంలో శరన్నవరాత్రోత్సవాల ప్రారంభంలో భాగంగా ఆలయ ధర్మాధికారి, వేదపండితుడు పురాణం మహేశ్వర శర్మ అమ్మవారికి విశేష ద్రవ్యాలతో మహాభిషేకం నిర్వహించారు. విశేష హారతులిచ్చారు. నవరాత్రోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ, ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుడు పురాణం మహేశ్వర శర్మ మాట్లాడుతూ, గురువారం నుంచి దుర్గాభవానీ అమ్మవారు తొమ్మిది రోజులు తొమ్మిది రూపాల్లో భక్తులకు దర్శనమిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగళ లక్ష్మణ్ తోపాటు భక్తులు పాల్గొన్నారు.

రిపబ్లికన్ పార్టీతోనే సామాజిక న్యాయం

తెలంగాణచౌక్, అక్టోబర్ 2: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాతోనే సామాజిక న్యాయం సాధ్యమని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజలకు సమన్యాయం అందించడమే లక్ష్యంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పనిచేస్తున్నదన్నారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్, మీరియా, కొమురయ్య, సతీశ్, సాగర్ పాల్గొన్నారు.

దవాఖానకు వాటర్ డిస్పెన్సర్ వితరణ

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 2: పట్టణంలోని ఏరియా దవాఖానలో తమకు పాప జన్మించినందుకు గుర్తుగా రాంపూర్ గ్రామానికి చెందిన ముషం శ్రీనివాస్ వాటర్ డిస్పెన్సర్ వితరణ చేసి కృతజ్ఞత చాటుకున్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని సుమారు పదివేల రూపాయల విలువ గల వాటర్ డిస్పెన్సర్‌ను ఏరియా దవాఖాన ఆర్ఎంవో డాక్టర్ సుధాకర్ రావుకు అందించారు.

చేపల వలకు చిక్కిన కొండచిలువ

బొమ్మకల్‌లో కొండ చిలువను అటవీ సిబ్బందికి అప్పగిస్తున్న గ్రామస్తులు

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 2: కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలోని మల్లయ్య చెరువులో చేపల వలలో కొండచిలువ చిక్కుకున్నది. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు కరీంనగర్ రేంజ్ అటవీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని దానిని స్వాధీనం చేసుకున్నారు.

మహిళలకు కోలాటంలో ఉచిత శిక్షణ

గంగాధర, అక్టోబర్ 2 : తాడిజెర్రిలో తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, తాడిజెర్రి మల్లికార్జున ఒగ్గుకళా సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో 10 రోజులుగా మహిళలకు ఉచితంగా కోలాటంలో శిక్షణ ఇస్తున్నారు. గ్రామంలోని 75 మంది మహిళలు కోలాటంలో ఉచితంగా శిక్షణ పొందుతున్నారు. ప్రోగ్రాం సమన్వయ కర్త ఈర్ల మహిపాల్ ఆధ్వర్యంలో బడికే కవిత, ఎదుల మహేశ్వరి మహిళలకు కోలాటంలో శిక్షణ ఇస్తున్నారు. బతుకమ్మ పాటలకు లయబద్ధంగా ఆడుతూ కోలాటానికి కొత్త వన్నెలద్దుతున్నారు.

మాజీ వైస్ ఎంపీపీ దంపతులకు సన్మానం

శంకరపట్నం, అక్టోబర్ 2: మాజీ వైస్ ఎంపీపీ మోతె ఎల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోతె భాగ్యలక్ష్మి దంపతులను ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక తెలంగాణ సాధన కోసం నిర్వహించిన ఉద్యమ ఘట్టాలను నెమరువేసుకున్నారు. ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడు దేవునూరి అంకూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కో ఆర్డినేటర్ అయిల ప్రసన్న, ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, ఉద్యమకారులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహానికి వారధులు

శంకరపట్నం, అక్టోబర్ 2: క్రీడలు స్నేహానికి వారధిలా పని చేస్తాయని ఎస్ఐ కొత్తపల్లి రవి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. బుదవారం కేశవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో 32 జట్లు పాల్గొంటున్న నందన్ స్మారక జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీని ప్రారంభించి మాట్లాడారు. పలువురు దాతలు క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంసీసీ డైరెక్టర్ గాజుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గుర్రం రామస్వామి, హెచ్ఎం సుభాష్, నాయకులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

కొత్తపల్లి, అక్టోబర్ 2 : గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి సూచించారు. గాంధీజీ జయంతి సందర్భంగా మానేరు విద్యాసంస్థల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు అనంతాచార్య బుచ్చిరెడ్డి, ప్రభాకర్ రావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, కటకం రమేశ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్‌కు ఫర్నిచర్ అందజేత

ఫర్నిచర్ అందజేస్తున్న దావు సంపత్ రెడ్డి

తిమ్మాపూర్, అక్టోబర్ 2: రామకృష్ణ కాలనీ గ్రామంలోని ఆటో యూనియన్‌కు స్థానిక రెడ్డి సంఘం అధ్యక్షుడు దావు సంపత్ రెడ్డి ఫర్నిచర్ అందజేశారు. కుర్చీలతో పాటు ఇతర సామగ్రిని అందజేసి, యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొమ్మెర మల్లారెడ్డి, మాచర్ల శ్రీనివాస్, రాజిరెడ్డి, వేల్పుల ఓదెలు యాదవ్, యూనియన్ అధ్యక్షుడు గంగు రాయమల్లు, ఉపాధ్యక్షుడు ఆవుల రాజు, ట్రెజరీ మావురపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్

గాంధీజీకి ఘన నివాళి

కలెక్టరేట్/రాంనగర్/విద్యానగర్/తెలంగాణచౌక్/ హౌసింగ్ బోర్డు కాలనీ/ మానకొండూర్/సైదాపూర్/హుజూరాబాద్ టౌన్/ రూరల్/ జమ్మికుంట/చొప్పదండి/ సైదాపూర్/ ఇల్లందకుంట/ శంకరపట్నం/ కరీంనగర్ రూరల్/ వీణవంక/ కొత్తపల్లి/ గంగాధర/ రామడుగు/ హుజూరాబాద్‌రూరల్/ మానకొండూర్ రూరల్, అక్టోబర్ 2: గాంధీజీ జయంతిని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో గల మహాత్ముడి విగ్రహానికి కలెక్టర్ పమేలా సత్పతి, శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, డీఆర్‌వో పి.పవన్‌కుమార్‌తో పాటు పలువురు అధికారులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మాగాంధీ ఆశయాలు దేశానికి ఆదర్శమని, నేటి యువత ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, పలు ప్రభుత్వ విభాగాల అధికారులు సీపీవో కొమురయ్య, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, డీడబ్ల్యూవో సరస్వతి, జిల్లా అధికారుల సంఘం కార్యవర్గ ప్రతినిధులు, సీనియర్ సిటిజన్ల సంఘం ప్రతినిధి పెండ్యాల కేశవరెడ్డి, సముద్రాల జనార్దన్‌రావు, పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు మోసం అంజయ్య, డీటీవో నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ వైశాలి తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏసీపీ (సీ.సీ.ఆర్.బి.) విజయ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని కమాన్ నుంచి రూరల్ పోలీసు స్టేషన్ సమీపంలో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో గాంధీజీ చిత్రపటానికి సంస్థ కార్యదర్శి ఇప్పనపల్లి సాంబయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భవన్ మేనేజర్ వీ భిక్షపతి, ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ జైమండల్, మాజీ కార్పొరేటర్ సాదనేని శ్రీనివాస్, సంస్థ సిబ్బంది సరోజ, అన్నపూర్ణ, హేమలత, రాము, సత్యనారాయణ పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లోని సమావేశ మందిరంలో గాంధీ చిత్రపటానికి డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఈడీ కార్యాలయ కార్యదర్శి యుగేంధర్, ఏటీఎం రీజియన్ మేనేజర్ రామారావు, పీఆర్వో మల్హార్‌రావు, సెక్యూరిటీ ఏఎస్ఐ లక్పతి, సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టరేట్ ఎదుట గల గాంధీ విగ్రహానికి సమాచార హక్కు విజ్ఞాన సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దొగ్గల శ్రీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమితి నాయకులు సతీశ్, స్వరాజ్, సంపత్ పాల్గొన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో మహాత్మా గాంధీజీ చిత్రపటం వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఐవో డాక్టర్ సాజిదా, ఏవో ఖాదర్, డీపీవో స్వామి, సూపరింటెండెంట్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధీ రోడ్ నుంచి శనివారం మార్కెట్ వరకు స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్, కోశాధికారి తొడుపునూరి తిరుపతి, కొండ లక్ష్మణ్ బాబు, మనోజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. గాంధీ చౌరస్తాలోని గాంధీ విగ్రహం వద్ద ఆర్య వైశ్య సంఘం కరీంనగర్ పట్టణాధ్యక్షుడు నగునూరి రాజేందర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు మహాత్ముడికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 250 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ హాజరు కాగా, ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు నగునూరి రాజేందర్, జిల్లా ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని సరస్వతీనగర్‌లోని సరస్వతీనగర్ (జ్ఞాన) అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, దేశ రెండో ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట సమ్మయ్య, కోశాధికారి గోరంట్ల ఆనందం, గౌరవ సలహాదారులు ఎండీ మస్తాన్, కోట కిష్టయ్య, ఉపాధ్యక్షులు దండే గంగేశం, తొంటి రమణయ్య, కార్యదర్శులు మిట్టపల్లి సాయికృష్ణ, తూర్పాటి రాజేశం, కొక్కుల గంగయ్య, మడుపు మల్లేశం, ఎస్. తిరుపతి, రాజు, హైదర్ అలీ, జగ్గారావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మహాత్ముడి చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీజీ బోధనలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరు సురేశ్, నాయకులు పిట్టల మధు, నెల్లి శంకర్, దండబోయిన శేఖర్, సయ్యద్ ఖలీల్ మోహియోద్దీన్, ఉండింటి శ్యాంసన్, రాచకట్ల వెంకటస్వామి, పిండి సందీప్, బొల్లం అనిల్, లక్ష్మణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపులో మహాత్మాగాంధీ విగ్రహాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక స్వయంగా శుద్ధి చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మలాశ్రీనివాస్, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమిషనర్ ఎండీ అయాజ్, అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పూల మాలలు వేశారు. నివాళులర్పించారు. తర్వాత మున్సిపల్‌లో పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మండలంలోని వావిలాల ఖాదీలో గాంధీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబు పాల్గొన్నారు. చొప్పదండి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో, పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి పాల్గొని మహాత్ముడికి నివాళులర్పించారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. సైదాపూర్, ఇల్లందకుంట, శంకరపట్నం, కరీంనగర్ రూరల్, వీణవంక, కొత్తపల్లి, గంగాధర, రామడుగు, హుజూరాబాద్, మానకొండూర్ మండలాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో నాయకులు మహాత్ముడికి ఘనంగా నివాళులర్పించారు. శంకరపట్నం మండల కేంద్రంలో, గంగాధర మండలం మధురానగర్‌లో ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేట బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహం వద్ద లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కర్ర ప్రభాకర్‌రెడ్డి నివాళులర్పించారు.

నగరంలోని సరస్వతీనగర్‌లో జయంతి వేడుకల్లో పాల్గొన్న కాలనీవాసులు

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

చొప్పదండి, అక్టోబర్ 2: కొలిమికుంట అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం డీడబ్ల్యూవో అధికారి సరస్వతి సందర్శించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కొలిమికుంట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు విజ్ఞానాన్ని అందించేలా వాల్ పెయింటింగ్స్ వేస్తుండగా, ఆమె అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. అలాగే పోషకాహారం పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీడీపీవో కస్తూరి, ఎంఈవో ప్రభాకర్ రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శశి, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల ఉన్నారు.

నేడు ఉచిత చేప పిల్లల పంపిణీ

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 2: కరీంనగర్ మానేర్ డ్యాంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ప్రారంభించనున్నారు. ఉదయం 10 గంటలకు లోయర్ మానేర్ డ్యాం లేక్ పోలీస్ స్టేషన్ వద్ద మత్స్య కార్మికులకు ఉచితంగా చేపపిల్లలు పంపిణీ చేయనున్నట్లు మత్స్యశాఖ ఏడీ భారతి ప్రకటనలో తెలిపారు.

జీపీకి వీధి దీపాల వితరణ

సైదాపూర్, అక్టోబర్ 2: ఆకునూర్ గ్రామపంచాయతీకి ఆ గ్రామ బీజేపీ కార్యకర్తలు రూ. పది వేల విలువ గల 75 విద్యుత్‌బల్బులు వితరణ చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 188 బూత్‌లో బీజేపీకి 50శాతానికి పైగా ఓట్లు రావడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యకర్తలకు రూ.10 వేల రూపాయల ప్రోత్సాహకాన్ని అందించారు. వారు ఆ డబ్బులతో విద్యుత్ బల్బ్‌లు కొనుగోలు చేసి గ్రామ కార్యదర్శికి అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి, బీజేపీ నియోజకర్గ ఇన్‌చార్జి గురాల లక్ష్మారెడ్డి, నాయకులు ఉన్నారు.

చికిత్స పొందుతూ మృతి

శంకరపట్నం, అక్టోబర్ 2: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గడ్డం కుమారస్వామి (27) దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 29న కుమారస్వామి, చిమ్మని అనుదీప్‌తో కలిసి కారులో మొలంగూర్‌కు వెళ్తుండగా, మంచి నీళ్ల బావి వద్దకు రాగానే కారు అదుపు తప్పి పల్టీలు కొట్టి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఆ సమయంలో కారులో ఉన్న అనుదీప్ ఎగిరి స్వల్ప గాయాలతో బయట పడగా, కుమారస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కుమారస్వామి ఆరోగ్య పరిస్థితి విషమించి బుధవారం ఉదయం మృతి చెందాడు. అతడి తండ్రి పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

ఆదర్శనగర్‌లో స్వచ్ఛతా హీ సేవా

మానకొండూర్, అక్టోబర్ 2: గాంధీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.